www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 21 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

**ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు**



2

## మల్కాజిగిరి పార్లమెంటు స్థానం..
# మళ్లీ కాంగ్రెస్‌దే..

**చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి**



**కాప్రా, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొంది ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంటు స్థానం తిరిగి కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ధన్ పాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా లాంటి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యంతోనే సర్వతో ముఖ అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా తనకు కన్నతల్లిలా అక్కున చేర్చుకుని రాజకీయ ఓనమాలు దిద్దించిందని గుర్తు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నాయకత్వం లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలతో కలిసి శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారా వినోద్ ముదిరాజ్ , పడమటి మల్లారెడ్డి, గంప కృష్ణ, రాకేష్, ఉపేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.







## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన
# విద్యనందించాలి

**మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** పోటీ ప్రపంచంలో విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ వారికి ఇష్టమైన క్రీడలు పోటీ పరీక్షలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా పాఠశాల యాజమాన్యాలు ప్రోత్సహించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిజాంపేట్ రెడ్డి అవెన్యూ కమ్యూనిటీ హాల్ లో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ రాయల్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి పరిధిలోని చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పిల్లలకు నాణ్యమైన విద్యాభోధన అందిస్తున్న రాయల్ మోడల్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపి పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకలో ట్రస్మా బాచుపల్లి మండల అధ్యక్షులు సుధాకర్ రావు,మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి,రాయల్ మోడల్ స్కూల్ డైరెక్టర్ నాగరాజు,ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి ,వైస్ ప్రిన్సిపాల్ పర్వీన్, ఉపాధ్యాయ బృందం,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, విద్య, వైద్య సమస్యలను
# పరిష్కరించాలి

**జెడ్పిటిసి దశరథ్ నాయక్**



వివరాలు 2 లో



## ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కడ్తాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.వేద పండితులు శ్రీ వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాల మొదటిరోజులో భాగంగా స్వస్తి పుణ్యాహవాచనము, విశ్వక్సేన పూజ, అఖండ దీపారాధన,ధ్వజారోహణము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ,అభివృద్ధి కమిటీ చైర్మన్ వేణుగోపాల్, ఆంజనేయులు,ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి,జయిందర్ రెడ్డి,యాదయ్య గౌడ్,సాయి రెడ్డి,రఘుపతి రెడ్డి,మోహన్ రెడ్డి,చేగురి వెంకటేష్, శ్రీధర్,మల్లేష్ గౌడ్,శ్రీరాములు,దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత,దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవో మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, విద్య, వైద్య సమస్యలను పరిష్కరించాలి



**మహేశ్వరం ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** జిల్లా పరిషత్‌లో ఈరోజు జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో ఏ మండలంలో లేని సమస్యలు ఒక్క కర్తాల్ మండలంలోని అధికంగా ఉన్నాయని తెలిపారు. ధరణి వెబ్సైట్ వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ ప్రభుత్వం రాగానే ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు కడ్తాల్ మండలంలో అనేకమంది రైతుల భూముల సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తున్నారని తెలిపారు. మండలంలో చాలామంది రైతుల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పట్టాలు అందించాల్సిందిగా మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కలెక్టర్ను కోరారు. అలాగే ఫార్మసిటీ కడ్తాల్ మండలంలో భూముల భూ సేకరణ చేయలేదని అది చేసినట్లుగా మండల పరిధిలో ఉన్న భూములను రెవెన్యూ రికార్డులో బ్లాక్ లిస్టులో పెట్టారని ఆ బ్లాక్ లిస్టులో ఉన్న భూములను తొలగించి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే మండలంలో ఉన్న కస్తూరి భవనం లేక విద్యార్థినులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో వైద్య ఆరోగ్య సమస్యలతో రోగులకు ఇబ్బంది కాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన 30 పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. గత ప్రభుత్వం అనేక తండాలకు గ్రామపంచాయతీలకు బీటి రోడ్లు మంజూరు చేసిందని ఆ పనులను యధావిధిగా పూర్తి చేయాలని సూచించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

**మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన నీరడీ మల్లేష్ భార్య శ్రీవాణి అనారోగ్యంతో బాధపడుతూ.. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తలకొండపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవీ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ అ కుటుంబానికి అండగా ఉంటానని హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం తక్షణ సహాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ 10వేల రూపాయలు నీరడీ మల్లేష్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,మాజీ ఉప సర్పంచ్‌లు అజీజ్, సుధాకర్,నాయకులు విజయ్, పబ్బ సంపత్ కుమార్, పబ్బ శేఖర్, పాండు తదితరులు ఉన్నారు.

# ప్రాచీన వారసత్వ సంపదను భావితరాలకు అందిద్దాం

**మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో సుమారు 90 లక్షల రూపాయలతో చేపడుతున్న అతిపురాతనమైన మెట్లభావి (కోనేరు) పునరుద్ధరణ పనులను మాజీ మంత్రి వర్యులు,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మంగళవారం నాడు పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గములో పురాతన,ప్రాచీన కట్టడాలు కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



## రెండవసారి పర్యవరణ ప్రజాభిప్రాయం

# ఎందుకు పెట్టారో చెప్పాలి

- ఏండ్లు గడిచిన కనిపించని గ్రీనరీ
- ప్రభావితం గల గ్రామాలకు నష్ట పరిహారం ఇవ్వాలి
- ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20( నినాదం న్యూస్):** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ మళ్ళీ ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద మంగళవారం చేపట్టిన పర్యావరణ ప్రజాభిప్రాయం సేకరణలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు ఏర్పాటు చేసే ముందు ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని ఆ సమయంలో విదేశీ బొగ్గు వాడుతామని చెప్పారని దానివలన పరిసర ప్రాంతాల ప్రజలకు భూములకు జంతువులకు వాతావరణానికి ఎలాంటి కాలుష్యం, ప్రాణాపాయం ఉండదని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు స్వదేశీ బొగ్గును వాడేందుకు చూస్తున్నారని, దీనిపై న్యాయస్థానంకు వెళ్లడం వల్ల మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారని చెప్పారు. ఎందుకు స్వదేశీ బొగ్గు వాడుతున్నారో, మాట మార్చాల్సిన అవసరం ఎందుకొచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. ప్లాంటు నిర్మాణం సమయంలో 40% గ్రీనరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఒక్క మొక్క కూడా నాట లేదని చెప్పారు. ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని ఇప్పుడు గ్రీనరీ లేక, చెట్లు లేక గాలి, నీరు కలుషితమవుతున్నాయని దాని ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపై నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి పంట పూర్తిగా దిగుబడి తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుతం దుమ్ము, దూళి వెదజల్లి పంటల పొలాలు, ఆహారం పై పడి అంతా కలుషితమై దాని ఫలితంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. మిర్యాలగూడ పట్టణం నుండి దామరచర్ల నుండి వీర్ల పాలెం ప్రాజెక్టు వరకు ప్రాజెక్టు ప్రభావిత%శీ% చేస్తున్నదని, భవిష్యత్తులో కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో పంట పొలాలు పండే పరిస్థితి ఉండదని ప్రజలు అనారోగ్యాల పాలవుతారని, పశువులు, పక్షులు జీవించలేని పరిస్థితి ఉంటుందని అన్నారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో అనేక గ్రామాలు ముంపుకు గురవుతున్న నర్సాపురం, వాడపల్లి, మరి కొన్ని



గ్రామాలను ఆ జాబితాలో చేర్చలేదని దాని వలన ప్రజలు, రైతులకు పరిహార అందక నష్టపోయారని తెలిపారు. ఆ గ్రామాలను కూడా బాధిత గ్రామాలుగా చేర్చి అక్కడి రైతులకు పరిహారం అందించి న్యాయం చేయాలన్నారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎంతో ఆశతో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముంపు బాధిత గ్రామల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, మంచినీరు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో చెట్లను పెంచి గ్రీనరీని పెంపొందించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణ%శీ% ఉండేవిధంగా గ్రామాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రాజెక్టు ప్రభావితం చూపే ప్రాంతం వరకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి మాట్లాడే సమయంలో ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన ప్రజలందరూ హర్షానికేతన%శీ% ఎగరవేశారు. అంశాలు వారిగా ఒక్కొక్క అంశాన్ని లేవనెత్తి అధికారులను ప్రశ్నిస్తుంటే ప్రజలు చప్పట్లు ఈలలతో మద్దతు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

### అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు, ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతుల కల్పనల భాగంగా అనంతగిరి మండల కేంద్రంలో 20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ,10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే మండల కేంద్రానికి 70 లక్షల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.నిధులు మంజూరులో ముఖ్య భూమిక పోషించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు



వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు కొండపల్లి వాసు, దేగ కొండయ్య, పుల్లారెడ్డి, బాబు నాయక్, ఈదుల కృష్ణయ్య,దేగ శ్రీను,అంతయ్య,అధికారులు స్పెషల్ ఆఫీసర్ డిటీ శ్రీధర్,డాక్టర్ రంజిత్‌రెడ్డి కార్యదర్శిఅజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల లైబ్రరీలో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే రేవూరికి వినతిపత్రం



**పరకాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** పరకాలలో శిథిలావస్థకు చేరిన శాఖా గ్రంధాల యం ను పునరుద్ధరించి వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు సరైన వసతులు కల్పించాలని లైబ్రరీలో ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నిరుద్యోగులు ఎమ్మెల్యే తో తమ గోడు ను వెల్లడించారు. పర కాల లైబ్రరీ పురాతన భవనంలో కొనసాగుతోంది. చాలా ఇరుకుగా ఉన్న భవనం సరైన వెంటిలేషన్ లేక చీకటిగా ఉంటుందని , ఉక్కపోతగా ఉంటూ కరెంట్ పోయినపుడు ఇన్వర్టర్ సౌకర్యం లేదని , సివిల్స్, గ్రూప్ 1 , గ్రూప్ 2 , గ్రూప్ 4 మరియు ఇతర పోటీ పరీక్షల మెటీరియల్ లేక ఇబ్బందిగా ఉందని, కంప్యూటర్ లు లేక సమాచార సేకరణ ఇబ్బందిగా ఉందని దయచేసి ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పరకాల చుట్టు పక్క గ్రామాల నుండి దాదాపు 30 మంది నిరుద్యోగులు చదువుకుంటున్నారని అన్నారు. మరియు లైబ్రరీ ప్రాంగణంలో మూత్రశాలలు లేవని అలాగే చుట్టూ పక్కన ఉన్న వివిధ షాపుల వారు లైబ్రరీ ప్రాంగణంలో మూత్రం పోయడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని అభ్యర్థులు వాపో యారు. కావున దయచేసి లైబ్రరీ ని పునరుద్ధరించి సరైన వసతులు కల్పించాలని వేడుకున్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రేవూరి.ప్రకాష్ రెడ్డి లైబ్రరీ ని సందర్శించి పరిశీలించారు.

# అగ్ని ప్రమాద ఘటన పట్ల స్పందించిన మేయర్

- సమాచారం తెలిసిన వెంటనే ఫోన్ కాల్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది
- నగరపాలక సంస్థ సిబ్బందిని అప్రమత్తం చేసిన మేయర్
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ )** కరీంనగర్ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడం చాలా బాదకరమని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. గుడిసెలు దగ్ద మైన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకు నేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కరీంనగర్ లో మంగళవారం రోజు ఇందిరానగర్ ఓ ప్రైవేటు హాస్పిటల్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో కొన్ని పూరి గుడిసెలు దగ్ధం కాగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థానిక కార్పోరేటర్ ద్వారా విషయం తెలియడంతో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు వెంటనే స్పందించారు. తన పోన్ కాల్ ద్వారా అగ్ని మాపక సిబ్బంది తో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది కి సమాచారం అందించి సహాయక చర్యలకు ఆదే శించారు. నగరపాలక సంస్థకు చెందిన వాటర్ ట్యాంకర్లను ఘటన స్థలా నికి పంపించి ఎగిసి పడుతున్న మంటలను అర్పిం చారు. ఒక వైపు అగ్నిమాపక సిబ్బంది, మరోవైపు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో మంటలు అదుపు లోకి వచ్చాయి. విషయం తెలుసుకున్న మేయర్ యాద గిరి సునీల్ రావు స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు సమాచారం అందించి ఆయనతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. గుడిసెలు దగ్ధం అయిన బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రమాద ఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో బాధిత కుంటుంబాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటన పట్ల విచారణ వ్యక్తం చేస్తూ... ప్రభుత్వం ద్వారా బాధిత కుంటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీస్కుం టామని హామీ ఇచ్చారు. మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ ఇందిరా నగర్ లో అగ్న ప్రమాదం చోటు చేస్కోవ డం చాలా బాధాకరమ న్నారు. కూలీ చేస్కుంటు జీవనం సాగించే పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని... ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాం గం జరిగిన ప్రమాద ఘటనను ప్రభుత్వానికి తెలి పి వారిగి తగిన ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో అదృష్టావశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు.సహాయక చర్యల్లో నగరపా లక సంస్థ అధికారులు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విస్తృత తనిఖీలు. . పట్టుపడ్డ గంజాయి నిందితులు..



**కోదాడ, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో ఆప్కారి పోలీసులు జరిపిన దాడిలో వివిధ కుడళ్ళలో గంజాయి అమ్ముతున్న నేరగాళ్లు అరెస్ట్ అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం సమయంలో ఆఫ్కారీ సూపర్డెంట్ లక్ష్మానాయక్, ఎక్సైజ్ సీఐ ఎం శంకర్, ఎస్సైలు రామకృష్ణ, యాదయ్య, గోవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగయ్య, ఉదయ్, రాము, నరేష్ సిబ్బందితో కలిసి పట్టణంలో రైడ్ చేయగా పోలీసులు ఖమ్మం క్రాస్ రోడ్డు, బొబ్బలమ్మ గుట్ట సమీపంలో, విష్ణు రామా థియేటర్ సమీపంలో గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 620 గ్రాముల గంజాయిని , ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కోదాడ పట్టణానికి చెందిన దిగుంట్ల ఉపేందర్ ,చిన్నపంగు అభిలాష్, షేక్ మతిన్, బి నవీన్ రెడ్డి, బెల్లంకొండ వినయ్, నవీన్ ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అమ్మిన సేవించిన చట్ట ప్రకారం నేరమని వారు సూచించారు.

## జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

### ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి



**కోదాడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే మాదిగ మాదిగ ఉప కులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల.ప్రసాద్ మాదిగ కోరారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలోజిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పార్లమెంట్ లో ఎస్సీ వర్గీక రణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే వరకు జరిగే పోరాటాల్లో పాల్గొనేం దుకు మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 27న జరిగే జిల్లా సదస్సుకు మాదిగ,మాదిగ ఉపకులాల విద్యావంతులు, ఉద్యోగస్తులు, మహిళలు,విద్యార్థులు, యువకులు,మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు బోల్లె పోగు. స్వామి,మరియదాసు,అనిల్,మొలుగూరి. బ్రహ్మం,మహేష్, శోబన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా?



**మల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మండలం లోని ముత్యంపెట్ గ్రామంలో పైప్ లైన్ మరమ్మతుల కోసం రోడ్డుకు ఆనుకొని తీసిన గుంత వాహనదారులకు ప్రాణాంతకంగా మారింది. తమ పనుల కోసమై గుంత తవ్వి పూడ్చకుండానే వదిలేయడంతో రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రమాదానికి గురయ్యే అవకాశం లేకపోలేదు. ప్రాణాపాయం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

NewsNinadam
newsninadam
ninandamtelugu
నినాదం

# మాజీ ఎమ్మెల్యే మొలుగూరి కాంగ్రెస్‌లోకి రావడం హర్షణీయం.. బొమ్మ చంద్రమౌళి..



పరకాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) : రాజకీయాలకే రాజకీయ ఓనమాలు నేర్పిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కాంగ్రెస్ పార్టీలోకి రావడం హర్షనీయమని పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి, . పార్టీ నాయకులు నారగాని కుమారస్వామి అన్నారు.వీరితో పాటు పార్టీ నాయకులు వాంకె రాజయ్య,ఎండిగ రాజేశ్వరరావు, అట్లెం బాబు, పలువురు గ్రామ నాయకులు మంగళవారం పరకాల లోని మొలుగూరి ఇంటి వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మొలుగూరు భిక్షపతి కాంగ్రెస్ పార్టీలోకి రావడం కార్యకర్తల్లో ఉత్సాహం కలిగినట్లు అయిందని వారు హర్షాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వనపర్తి నవీన్,తాళ్ల నవీన్,తాళ్లపల్లి యుగంధర్ ,పల్లె రామస్వామి, తదితరులు నారగాని ఐలయ్య ఉన్నారు.

# జాతరకు వెళ్లే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు తీసుకెళ్లొద్దు

**ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు...**



పరకాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ ప్లేట్స్ ప్లాస్టిక్ గ్లాసులు తీసుకు వెళ్ళద్దు అని పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చి ప్లాస్టిక్ వస్తువులు వినియోగించి అక్కడ వదిలి వెళ్లడం వలన పర్యావరణం దెబ్బ తింటుందని ప్రభుత్వం ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినందున మేడారం జాతర లో ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు ,గ్లాసులు అమ్మడం లేదని కాబట్టి జాతరకు వెళ్లే భక్తులు గుడ్డ సంచులు, స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వెంట తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# 10 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**



జగిత్యాల, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): ఈ నెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరని, ఇందులో 12400 మంది జనరల్, 2142 వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 5717, రెండవ సంవత్సరంలో 6683 మంది, వొకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో 949, రెండవ సంవత్సరంలో 1193 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని, 144 సెక్షన్ విధించాలని, పరీక్ష సమయంలో జీరాక్స్ కేంద్రాలను మూ సివేయాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయాలనీ, పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించి చాలని అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్ల కోసం అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూట్ చేయాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులుగా చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే ఆర్టీసి బస్సులను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు.సమావేశం లో జిల్లా ఇంటర్మీడి యట్ విద్య అధికారి నారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బండి సంజయ్ దాతృత్వం

**30పూరి గుడిసెల బాధిత కుటుంబాల పట్ల ఎంపీ బండి సంజయ్ కుమార్ దాతృత్వాన్ని చాటుకున్నారు**



కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ): ఆదర్శనగర్ పూరిగుడిసె బాధితులకు నిత్యవసర వస్తువులు వంట పాత్రలు అందించిన ఎంపీ కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30పూరి గుడిసెల బాధిత కుటుంబాల పట్ల ఎంపీ బండి సంజయ్ కుమార్ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఘటనపై ఎంపీ బండి సంజయ్ కుమార్ చలించి పోయారు. అక్కడి నిరుపేద కుటుంబాల కోసం కరీంనగర్ బిజెపి శ్రేణుల ద్వారా అవసరమైన నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను ఇతర సామాగ్రిని మంగళవారం రాత్రి అందించారు. గుడిసెలు దగ్ధమై నిలువ నీడ లేక ఉన్న కుటుంబాల కోసం అండగా నిలవాలని , ఆయా కుటుంబాలకు ఇంటి సదుపాయం కలిగే వరకు వారికి ఉదయం మధ్యాహ్నం రాత్రి వేళల్లో భోజన సదుపాయం అందించాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచించారు కార్యక్ర మంలో బాస సత్యనారాయణ, దుబ్బల శ్రీనివాస్, గుగ్గిల రమేష్, రాపర్తి ప్రసాద్, కటకం లోకేష్ , దురుశెట్టి సంపత్ , ఎండీ ముజీబ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, అనిల్, ప్రసన్న, అవుదుర్తి శ్రీనివాస్, శివరాజ్ , బఫీర్.కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, రాపర్తి విజయ, పెద్దపెల్లి జితేందర్ , నాగ సముద్రాల ప్రవీణ్. మునిగంటి కుమార్, బండారు గాయత్రి , బల్వీర్ దళితులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలను చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత సాయిని రవి.**



జమ్మికుంట, ఫిబ్రవరి20( నినాదం న్యూస్): మంత్రి పొన్నం ప్రభాకర్ పై సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేసిన వ్యక్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంగళవారం సాయంత్రం జమ్మికుంట పట్టణానికి చెందిన టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు సాయిని రవి జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు..ఉదయం సుమారు పదకొండు గంటల సమయంలో రామన్నపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రవీందర్ కు మరియు మర్రి మల్లయ్య కు భూమి విషయంలో తగాదాలు ఉన్నందున గొడవ పడగా మేడిపల్లి రవీందర్ మర్రి మల్లయ్య ను కొట్టిన వీడియో ను సోషల్ మీడియాలో కొంత ఎడిట్ చేసి వైరల్ చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అనుచరుడు జమ్మికుంట 3 వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ అని మంత్రి అన్నం ప్రభాకర్ పరువుకు నష్టం వాటిల్లే విధంగా సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేసారని, ఈ వీడియోను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జక్కే ప్రేమ్ అనే వ్యక్తి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జక్కే ప్రేమ్ కు సంబంధించిన ఫోన్ నెంబర్ 8106962425 గల దానితో జమ్మికుంట వీవిఐపి గ్రూపులో పోస్ట్ చేయడం జరిగిందని,వీడియోను పోస్ట్ చేసిన ప్రేమ్ పై అతనిని జమ్మికుంట వివిఐపి వాట్సప్ గ్రూప్లో ఆడ్ చేసిన అడ్మిన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాయిని రవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కనుబోజుల వెంకన్న సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి కాంగ్రెస్ ఫిషర్మెన్ పింగళి రాకేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎం డి సలీం నాయకులు ఏగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి

**కలెక్టర్ పమేలా సత్పతి,సిపి అభిషేక్ మహంతి**



కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ): జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విజిలెన్స్ అండ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం.సిపి అభిషేక్ మహంతి హాజరు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విజిలెన్స్ అండ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరు నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, తద్వారా నిందితులపై చర్యలు తీసుకొని బాధితుల కు అండగా నిలవాలని తెలిపారు. తప్పుడు కేసులను ప్రోత్సహించవద్దని, ఒకటికి రెండుసార్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నెలలో ఒక రోజు సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కరీంనగర్ జిల్లాకు మంచి పేరు ఉందని ఈ పేరును ఇలాగే నిలబెట్టేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీసు అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, అట్రాసిటీ కేసులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు విచారణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని చెప్పారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు అంశాలను కలెక్టర్ సి పి దృష్టికి తీసుకొచ్చారు. కేసులను త్వరగా దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పరిహారం తొందరగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిడి నతానియల్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు మేడి మహేష్, రవి నాయక్ , నర్సింగ్ బాబు, కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్, కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, డిసిఆర్బి ఎస్ఐ నరేష్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడటంలో వర్కింగ్ జర్నలిస్టుల విజయం





- స్పందించిన ప్రభుత్వ అధికారులు
- 113,114 సర్వే నెంబర్లలో అక్రమ కట్టడాల తొలగింపు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్) :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలో గత కొంత కాలంగా భూ కబ్జాదారులు కోట్ల విలువైన భూమిని ఆక్రమించాలని విశ్వప్రయత్నాలు చేస్తుండగా స్థానిక చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు ఆర్డీఓ జగన్నాథ రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి కడిరాలను నటించడం జరిగింది. అలా జరిగిన మూడు రోజులకే అర్ధరాత్రి భూకబ్జాదారులు కడిరాళ్లను తొలగించి ఆ భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేయగా స్పందించిన చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు అట్టి భూమిలో దీక్ష శిబిరాన్ని వేసి రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా, అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ వరకు తీసుకు వెళ్ళటం జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులు వేసిన దీక్ష శిబిరాన్ని కూడా గుట్ట చప్పుడు కాకుండా అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని అనేకమంది కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. అయినా కానీ అధికారుల ఆదేశాలను ధిక్కరించి కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండగా ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు చేసిన రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు ఆ సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను మంగళవారం కూల్చివేయడం జరిగింది. ఇదంతా కూడా జర్నలిస్టులు చేసిన దీక్ష విజయ ఫలితమే. ఇట్టి విజయంలో పాలుపంచుకున్న చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇకపై ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించిన జర్నలిస్టులు ప్రభుత్వ భూములను కాపాడడానికి సిద్ధంగా ఉంటారని చౌటుప్పల్ జర్నలిస్టులు నిరూపించారు. ప్రభుత్వ భూములను ప్రజా ఉపయోగాల కోసమే ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ






- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20( నినాదం న్యూస్):** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న (5%ఇ%800) మెగావాట్ల సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని తెలంగాణ జెన్‌కో చేపట్టింది. ఈ నిర్మాణంలో భాగంగా పర్యావరణంపై అధికారులు, ప్రజల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించగా, 48 మంది తమ అభిప్రాయాలను నేరుగా వెల్లడించగా,ఇదే అంశంపై 22 మంది తమ అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా అందజేశారు. 35 ధరఖాస్తులు ఆన్లైన్, ఈ మెయిల్స్ ద్వారా వచ్చినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు సందర్భంగా పర్యావరణంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామని చెప్పారు. అనంతరం పర్యావరణ సమస్యలపై ప్రజలు లేవనెత్తిన అంశాలకు కాలుష్య నియంత్రణ మండలి అధికారి తగు వివరణలు ఇచ్చారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పై ప్రజల సందేహాల ను పవర్ ప్లాంట్ అధికారులు నివృత్తి చేస్తూ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై ఎలాంటి అపోహలకు అవకాశం లేదని,,పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల జరిగే ఉపయోగాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు.ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన వారిలో మెజారిటీ ప్రతినిధులు థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి,ప్రిన్సిపల్ సెక్రెటరీ, జెన్కో ట్రాన్స్కో సీఎండి రిజ్వి, జెన్కో డైరెక్టర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, కాలుష్య నియంత్రణ మండలి అధికారి సురేష్, ఆర్డిఓ చెన్నయ్య, ఎన్జీవో ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ లక్కాకుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా మంగళవారం అధికారులు,సూపరవైజర్లు, కార్మికులు, తోటి కోటి డ్రైవర్లు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. రూ.50వేలు జమచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం పేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి, తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్లు మిల్కూరి శ్రీనివాస్, తాళ్లపల్లి సంతోష్,గుర్రాల అశోక్, పోస్ట్ మెన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# తిరు కళ్యాణ మహోత్సవానికి జెడ్పిటిసిగా ఆహ్వానించడాన్ని ఖండిస్తున్నా..

- దేశిరెడ్డి జ్యోతిస్టాలిన్ రెడ్డి



**మునగాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కరపత్రంలో నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ జెడ్పిటిసిగా ప్రచురించడంతోపాటు, ఆహ్వానించడాన్ని దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్ రెడ్డి మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా దేశిరెడ్డి జ్యోతిస్టాలిన్ రెడ్డి మాట్లాడుతూ... 2018లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో నల్లపాటి ప్రమీల శ్రీనివాసు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను పెట్టి గెలిచారని, ఇదే విషయంపై నేను 2019లో హుజూర్ నగర్ కోర్టును ఆశ్రయించి కేసు వేయగా నల్లపాటి ప్రమీల శ్రీనివాసు గెలుపు చెల్లదని 2024 ఫిబ్రవరి 5న కోర్టు తీర్పునిచ్చినదనీ,అయినా బరాఖత్ గూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మునగాల జడ్పీటీసీ శ్రీమతి ప్రమీల శ్రీనివాస్ అని కరపత్రంలో ఎలా ప్రచురిస్తారని దేశిరెడ్డి జ్యోతిస్టాలిన్ రెడ్డి దేవస్థానం కమిటీని ప్రశ్నించారు. ఇప్పటికైనా కమిటీ వారు తిరు కళ్యాణ మహోత్సవకరపత్రంలో నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల తదుపరిజరిగే పరిణామాలకు దేవాలయం కమిటీ వారు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

# కన్నుల పండుగగా రామలింగేశ్వర హనుమాన్ శోభాయాత్ర



**మునగాల,ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో అత్యంత ప్రాచీనమైన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 64 వ వార్షికోత్సవ సందర్భంగా... మంగళవారం ఆంజనేయ స్వామి శోభాయాత్ర పురవీధుల గుండా కనుల పండుగగా భక్తులు, కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు తూముల వీరస్వామి మాట్లాడుతూ.... మునగాల మండల కేంద్రంలో అత్యంత ప్రాచీనమైన కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం ఈ పరిసర ప్రాంతంలో అత్యంత ప్రాచుర్యం పొందిందని, ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా 72 గంటల పాటు ధారావాహికంగా నిర్వహించే అఖండ హరే రామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గ్రామంలో ఆంజనేయ స్వామి శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు, దేవాలయ కమిటీ, భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 నుండి 24 వరకు దేవాలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇటీవల కాలంలో అయోధ్యలో రామ మందిరం తర్వాత ప్రజల్లో ఆధ్యాత్మికత, భక్తి భావాలు ప్రజల్లో పెరిగాయని, అఖండ హరే రామ సంకీర్తనను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

**రామగిరి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** సెంటినరీ కాలనీ విశ్వ బ్రాహ్మణ సంఘం, శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. 8వ కాలనీ గౌరవ అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి అధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అయిలపురం బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి గా ధర్మపురి దేవి కిషన్, కోశాధికారి గా కాసుల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గా కట్ట భూమయ్య, కొత్తపల్లి పుల్లయ్య, ముల్కోజ్ భరత్, ముఖ్య సలహాదారులు గా గన్మకుల రాజ కుమార్, నరసింహ చారి,ఏర్రోజు రాజ కుమార్, ఉప్పుల వెంకటేశ్వర్లు,సంయుక్త కార్యదర్శిగా కలికోట భూమయ్య, రామగిరి భూమయ్య, రామగిరి రాజు, డాక్టర్ ఈ.రమేష్, కార్యవర్గ సభ్యులుగా పూసాల.సత్యనారాయణ, ఏర్రోజ్ కిరణ్, కే. లక్ష్మణ్, శ్రీమంతుల శంకర్, అనుస్కరి సదానందం, చింతల సదానందం లు ఎన్నికైనారు.

## ఏసీపీని సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు






**మునగాల,ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య గౌడ్ పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదుగుతూ ఇటీవలనే ఎల్బీనగర్ ఏసీపీగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మునగాల మండలానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు హైదరాబాద్ ఎల్బీనగర్ ఏసీపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ..... మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య ఓ సాధారణ వ్యక్తి, అంచలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదిగి,అమర గాని ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తూ.. పలు గ్రామాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న యువతీ యువకులకు తోడ్పాటు నిస్తు బీదవాళ్లకు, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు అమరగాని ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నందుకు బీసీ విద్యార్థి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందనీ తెలిపారు .ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, పోలంపల్లి మణికంత, శ్రీరామ్ హేమంత్ ,నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భాష్యం వంశి యాదవ్, బడేటి సాయి వంశీ యాదవ్ , హృతిక్ విద్యార్థి సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, పోలంపల్లి మణికంత, శ్రీరామ్ హేమంత్ ,నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ భవనానికి సహకరిస్తా..

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20( నినాదం న్యూస్):** మిర్యాలగూడ పట్టణ ప్రాంతంలో బ్రాహ్మణుల ఎన్నో ఏండ్ల కల అయినా బ్రాహ్మణ సంక్షేమ భవనం సమస్యను త్వరలో పరిష్కరిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు . మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో జరిగిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. వారికి సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించి వారికి ఒక భవనం ఏర్పాటుకు సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు అపరకర్మలు చేసుకోవడానికి అనువైన స్థలాన్ని పరిశీలించి త్వరలో కేటాయిస్తామని తన వంతు సహకారం ఇస్తానని చెప్పారు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ బండారు కుశలయ్య మాట్లాడుతూ బ్రాహ్మణుల కు దేవాలయం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళీ శర్మ, ఆదిత్య శర్మలు మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తాము ముందు ఉండి సహకారాలు అందిస్తామని చెప్పారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ బ్రాహ్మణులకు అన్ని విధాల సహకరిస్తానని చెప్పారు మిర్యాలగూడ బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి వెంకటరమణారావు, కురుమేటి రాధాకృష్ణ లు మాట్లాడుతూ మిర్యాలగూడలో బ్రాహ్మణ సంఘ సభ్యుల నిత్యం అందుబాటులో ఉంటామని వారి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లయితే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు కొప్పుల వెంకటేశ్వరరావు పులి కృష్ణమూర్తి , వెంకటరామయ్య శర్మ, పుల్లభట్ల లక్ష్మీ నర్సయ్య శర్మ, పైడిమర్రి ప్రసాద్ శర్మ, ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ శర్మ అసోసియేట్ ఎడిటర్ వెంకటరమణ శర్మ, శివాలయం కార్యదర్శి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

● కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీధర్ రావు




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీధర్ రావు విద్యార్థులకు సూచించారు. ఈ మేర కు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్కళాశాల ఆవరణలో క్రీడాదినోత్సవం ,ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమా వేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి అని, ప్ర భుత్వ జూనియర్ కళాశాల అని ఆలోచించకుం డా విద్యార్థులుచదువుల్లోదూసుకువెళ్లాలని సూ చించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అ నంతరం బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు నృత్యాలతో అలరించారు. ఈ కా ర్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీధర్ రావు తోపాటు ఉపన్యాసకులు,కార్యాలయ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్య లో పా ల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు మండల కమిటీ ఎన్నిక



**మునగాల,ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** టీయూడబ్ల్యూజే ఐజేయు మునగాల మండల అధ్యక్షునిగా తుమ్మల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా దామెర రవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సర్వసభ్య సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా నాయకులు జి.ఎస్.రెడ్డి సూచన మేరకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలా నాగేశ్వరరావు, బంటు కృష్ణ లు కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించినట్లు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అనంతరం ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.... మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.త్వరలో అధిక సంఖ్యలో సభ్యత నమోదు చేస్తామని అన్నారు.

## సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సన్మానం



**రామగిరి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి దంపతులను మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అవరణం లో గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సర్పంచ్ హయాంలో ఆలయానికి చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాట రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీష్ గౌడ్, వీరవెని రాయమల్లు గౌడ్, బూరుగు భూమయ్య గౌడ్, కాట శంకర్ గౌడ్,విరవేని శ్రీనివాస్ గౌడ్, కాట మల్లయ్య గౌడ్,కాట రాజేందర్ గౌడ్, మల్యాల మోహన్ గౌడ్,మల్యాల గణపతి గౌడ్,బొల్లాపల్లి కృష్ణ గౌడ్,బూరుగు సదానందం గౌడ్, జవాజి శ్రీనివాస్ గౌడ్, తాటి సురేష్ గౌడ్,బొనగాని శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం సంపత్ గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, ఆరెల్లి ప్రవీణ్ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్,బొనగని సతీష్ గౌడ్, మెడగని రాంబాబు గౌడ్, బొమ్మ వెంకటేష్ గౌడ్,పురెళ్ళ అనిల్ గౌడ్,గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి

## • జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో త్రాగునీరు, వైద్య ఆరోగం, వ్యవసాయం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అందిచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏయే ప్రాంతాలలో నీటి సమస్యలు ఉంటుందో ఆయా ప్రాంతాలలో అవసరమైన బోరు బావులు అద్దెపై ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిషన్ భాగీరథ పైపులైన్ లీకేజిలను సవరించుకుంటూ ప్రతీ ఇంటికి నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని అన్నారు. బల్క్ నీటినీ ఆయా ట్యాంకులకు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో బోర్లకు మరమ్మతులు చేయించాలని అవసరమైన పక్షంలో త్రాగునీటిని ఆయా బోర్ల నుండి సరఫరా చేసుకునేందుకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 78 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యపై కలెక్టర్ స్పందించి ఆయా ప్రాంతాలలో త్రాగు నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిడ్ మానేరు, ఎస్సారెస్పీల నుండి సరఫరా అయ్యే తాగునీటికి ఆయా సోర్స్ లలో నీటి సామర్థ్యాన్ని మెయింటేన్ చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వచ్చే వేసవి కాలం నాటికి కావలసిన నీటినీ లెక్కిస్తూ సోర్స్ సామర్థ్యాన్ని నిల్వ చేయాలని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యం పై సమీక్షిస్తూ ధర్మపురి కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 30 పడకలు గల ఆసుపత్రిలో 12 మంది డాక్టర్లు డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని, ఇంకా సివిల్ పనులు నిర్వహిస్తున్నట్లు, అవసరమియన్ ఎక్విప్ మెంట్ కోసం కమీషనర్ కార్యాలయంకు లేఖలు రాయడం జరిగిందని జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యురాలు సుదీక్షణ వివరించగా, ఎక్విప్ మెంట్ సంబంధించిన లేఖలు తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 50 పడకలు గల మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, బిల్లులు చెల్లింపులు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సబ్ సెంటర్ల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తీ చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు కావలసిన ఎక్విప్ మెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, పల్లె దవాఖాన, బస్తీ దవాఖానకు కావాల్సిన పరికరాలు, ప్రహరి గోడ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ఇప్పటికే మంజూరైన పనులను ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడిగా, క్లబ్ ఉపాధ్యక్షుడిగా మునగాల మండల వాసులు



**మునగాల, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జె. శామ్యూల్ ను టియుడబ్ల్యూజే (ఐజేయు) సూర్యాపేట జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడిగా, మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన షేక్ దస్తగిరిని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి, శంకరమంచి రవీందర్ శర్మలు తెలిపారు. జిల్లాలోని తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) సర్వసభ్య సమావేశంలో వీరిని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. వారి నియామకం పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు జి.ఎస్ రెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియమితులైన శామ్యూల్, దస్తగిరిలు మాట్లాడుతూ... యూనియన్ నాయకుల సూచనలు, సలహాల మేరకు యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లకు కిట్, ఆర్టికల్స్ అందజేత

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)** సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు నియామకమై, 9 నెలల బేసిక్ ట్రైనింగ్ కు వెళుతున్న సివిల్, ఎ.ఆర్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లకు కిట్ ఆర్టికల్స్ అందజేసినట్లు సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుళ్లు గా ఎంపికై బేసిక్ ట్రైనింగ్ లో భాగంగా పి.టి.సి మేడ్చల్, పి.టి.సి వరంగల్, డి.టి.సి. నల్గొండ, డి.టి.సి. అదిలాబాద్. సి.టి.సి. కరీంనగర్ వివిధ ట్రైనింగ్ సెంటర్లకు వెళుతున్న మొత్తం 472 మంది స్టయిఫండరీ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లకు కిట్, ఆర్టికల్స్ అందించి శిక్షణకు పంపిస్తూ ట్రైనింగ్ సెంటర్లలో క్రమశిక్షణతో నడుచుకొని సూచించారు. అక్కడి ఇండోర్, అవుట్ డోర్ ఫాకల్టీ చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని, మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. అడ్మిన్ రాజశేఖర్ రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ భాస్కర్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ లలు నాయక్, ఆర్.ఎస్.ఐ. మహేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశం, అశోక్ మినిస్టీరియల్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20:-(నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలో అక్రమంగా నిర్వహించిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం పోలీసులు పౌరసరఫరాల అధికారులు, పట్టుకున్నారు. ఆలగడప గ్రామంలో రేషన్ కార్డులదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు 13 క్వింటాళ్ల బియ్యాన్ని (26 బస్తాలు) అక్రమంగా జిల్లా బిక్షం అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి మంగళవారం చేసి స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై డిటి సురేందర్ సింగ్ పంచానామా చేసి బియ్యాన్ని పోలీసుల నుండి తీసుకున్నారు. జిల్లా బిక్షంపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు డిటి సురేందర్ సింగ్ తెలిపారు. బిక్షం తెల్ల రేషన్ కార్డు దారుల ఇంటింటికి తిరిగి 12రూపాయలు చొప్పున కిలో బియ్యం కొనుగోలు చేసి 18 రూపాయలకు విక్రయించే వాడని పోలీసులు తెలిపారు. అదేవిధంగా గోగువారిగూడెంలో 30బస్తాల పిడిఎస్ బియ్యం స్వాదినం చేసుకున్నారు.

## అనిల్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభాకర్





**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చిన సందర్భంగా యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ యాదవ్ ఆయనను మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లగౌడ్,రాజన్న యాదవ్,కొమ్ము రాజన్న యాదవ్,శ్రీనివాస్ యాదవ్,రాజేష్ యాదవ్ సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ స్వామి అభయాంజనేయ స్వామి దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు

- పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించిన డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు

**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ):** కరీంనగర్ 37వ డివిజన్ రాంనగర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించు కుని ఉదయం స్వామి వారలకు విశ్వక్సేన ఆరాధన పుణ్యహావచనం పంచసూక్త,మన్యుసూక్త హెూమము పూర్ణాహుతి శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి తిరుకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజలకు కరీంనగర్ డిప్యూటీ మేయర్ దంపతులు చల్ల స్వరూపరాణి హరిశంకర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించి. మొక్కులు చెల్లించారు. స్వామి వారి దయవల్ల సర్వజనులు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణిహరిశంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రజలు,డివిజన్ పెద్దలు,మహిళలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .

## బిఎస్పి హుజురాబాద్ మండల ఇంచార్జ్‌గా ఇల్లందుల రమేష్



**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** హుజరాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల రమేష్ ను మంగళవారం బిఎస్పి జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్,, బిఎస్పి అసెంబ్లీ అభ్యర్థి పల్లె ప్రశాంత్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వాసాల రామస్వామి నియమించారు . హుజరాబాద్ మండలంలో బహుజన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రజా సమస్యలపై బహుజన పార్టీ తరఫున ముందుండి పోరాడుతానని అన్నాడు తన నియమాకానికి సహకరించిన బీఎస్పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు రమేష్ నియామకం పట్ల తన స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఫిబ్రవరి20( నినాదం న్యూస్):** సోషల్ మీడియా వేదికగా ఎవరిపైన నైనా అనుచిత వ్యాఖ్యలు గానీ అసత్య ప్రచారాలు గాని చేసినట్లయితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో జరిగిన ఘటనపై కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తూ చట్టానికి వ్యతిరేకంగా అనవసరపు పోస్టులు పెడుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు..ఇకపై ఎవరైనా ఇలాంటి అనవసరపు ప్రచారాలు సామాజిక మాధ్యమాలలో చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఇరు వర్గాల మధ్య జరిగిన సంఘటనను రాష్ట్ర మంత్రిపై రుద్దడం సరైనది కాదు అని, ఎవరైనా తప్పుడు పోస్టులు పెట్టిన, అనవసరపు కామెంట్లు చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.. అనవసరమైన పోస్టులు పెట్టిన వారిపై, ఆ గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకోబడతాయి కావున ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి హెచ్చరించారు

# ఆదర్శ్ నగర్ పూరి గుడిసెల దహన ఘటనపై అనుమానాలు

- గుడిసెలకు కిరాయి ఎవరు వసూలు చేస్తున్నారు
- వివాదాస్పద స్థలంలో కరెంట్, నీళ్ల సౌకర్యం ఎలా వచ్చింది
- బిజెపి శ్రేణులతో కలిసి దగ్ధమైన పూరి గుడిసెల ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో దాదాపు 30పూరి గుడిసెలు దగ్ధమైన విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి , పూరి గుడిసెల నిరుపేద కుటుంబా లను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆదర్శ్ నగర్ లో అగ్ని ప్రమాదంలోదగ్ధమైన పూరి గుడిసెల ప్రాంతాన్ని బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరి గుడిసెలు ఉన్న ప్రాంతం భూ వివాదం లో ఉందని, అలాంటప్పుడు గుడిసెలకు కిరాయి ఎవరు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే వివాదాస్పద స్థలానికి కరెంటు , నీళ్లు ఏ విధంగా సరఫరా అవుతున్నాయ న్నారు. వీటికి అనుమతులు ఇచ్చారా లేక ఇల్లీగల్ గా వాడుతున్నారా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలన్నారు. వివాదాస్పద స్థలంలో నివసిస్తున్న నిరుపేదలు మేడారం జాతరకు వెళ్లిన సమయం చూసి భూ కబ్జాదారులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ విషయంలో నిజాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం పోలీస్ యంత్రాంగం పై ఉందన్నారు. ఘటనపై వాస్తవాలను నిగ్గు తేల్చాలని, నిరుపేద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని బిజెపి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఎర్రం మహేష్, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనూప్, పెద్దపల్లి జితేందర్ రాపర్తి ప్రసాద్, బండ రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ,కటకం లోకేష్,అనిల్, ప్రసన్న , శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 25వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే, మేయర్

**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ )** కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నగర ప్రజలకు సుంధర నగరం గా అందించామని మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు 25 వ డివిజన్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి పర్యటించారు. చత్రపతి శివాజీ నగర్ లో కార్పోరేటర్ ఎడ్ల సరిత అశోక్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 7.5 లక్షలతో సీసీ రోడ్డు, ఎస్ డబ్లుజీ పైపులైన్ పనులకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అదికారులు, కాంట్రాక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,కరీంనగర్ నగరంలో అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరీంనగర్ నగర అభివృద్ధి కోసం మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద నుండి వందల కోట్ల నిధులు తెచ్చి నగరాన్ని సుందరంగా అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక



వసతులు కల్పించామని తెలిపారు. నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మేము మా నగరపాలక సంస్థ పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. భావి తరానికి గొప్ప నగరంగా అందించాలని పెద్ద ఎత్తున పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ జాబితాను తయారు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా



**జగిత్యాల, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** ప్యూరీఫైడ్ ఓటరు జాబితాను తయారు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్టేక్ హెూల్డర్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పారదర్శకమైన ఖశ్చితమయిన శుద్ధమైన ఓటరు జాబితా తయారు చేయాలని అన్నారు. ఇకముందు జరిగే ఎన్నికలకు ఓటరు జాబితా కీలకమని అన్నారు. ప్రముఖులు, ముఖ్యుల పేర్లు తప్పిపోకుండ చూడాలని, అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ రిసోర్స్ పర్సన్ లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని, 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను నిబంధన ప్రకారం తొలగించాలని సూచించారు. అంతకు ముందు స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, అన్ని శాఖల సహకారంతో ఓటరు జాబితాలో ప్యూరిఫైడ్ గా నిర్వహించామని అన్నారు. కళాశాలలో, వివిధ విద్యాలయాల్లో అర్హత కలిగిన వారి పేర్లను ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. బూత్ స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజ్ అంబాజీడర్లు పేర్లను ప్రతిపాదించాలని, అట్టి జాబితాలను రెండు రోజుల్లో పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల జాతరలో ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభం

**పరకాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర సన్నిధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడడమే కాకుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ



సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్ హనుమకొండ ను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మా పాలకవర్గం సహకారం తో రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే సమ్మక్క సారక్క జాతర అగ్రపహాడ్ లో ప్రతిసారి ఆరోగ్యశిబిరం నిర్వహించి భక్తులకు, ప్రజలకు ఈ ఐదు రోజులు డాక్టర్లు పరీక్షించి ఉచితముగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు. పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ యం. శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్, . సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య నిర్మూళనకు రూ.కోటి కేటాయింపు

## ● మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్) :** వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మంచినీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో వేసవి కాలంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇప్పటి నుండే చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మ గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. మిషన్ భగీరథ పథకం కింద అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా జరిగేందుకు,నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కోటి రూపాయలు



కేటాయిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ (ఇంట్రా ) కార్యనిర్వాహక ఇంజినీర్ అంజన్ రావు, ఉప ఇంజినీర్ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ సహా మరో 8 మందిని మడతపెట్టారు

## ● భూ కబ్జా నేరంకింద మాజీ మంత్రి గంగుల అనుచరుని అరెస్టు,

## ● 9 మందిపై కేసు, రిమాండు



**కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 20 ( నినాదం న్యూస్) :** కరీంనగర్ రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన 15 గుంటల భూమికి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆక్రమించుకున్నారని మాజీ మంత్రి గంగులకు అత్యంత అనుచరుడు సందెల్లి మహిపాల్ పై పోలీసులకు ఫిర్యాధు అందింది. ఈ మేరకు మహిపాల్ సహా మిగతా 8 మందిపై మంగళవారం పలు సెక్షన్లకింద కేసునమోదైంది. ఈ మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు 9 మందిని అరెస్టు చేసి కోర్టుముందు హాజరుపరచగా, కోర్టు వారికి 14 రోజుల రిమాండు విధించింది.

# మంజునాథ వైన్స్ షాప్ సీజ్

**దోర్నకల్ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ )**
నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న మంజునాథ వైన్ షాపును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మంజునాథ వైన్స్ లో గత కొన్ని నెలల నుండి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నరన్నా సోషల్ మీడియా,పత్రికా కథనాల మేరకు తొర్రూర్ ఎక్సైజ్ ఎస్సై రవళి రెడ్డి నేతృత్వంలో అధికారులు వైన్స్ షాప్ పై దాడులు నిర్వహించారు. విచారణ అనంతరం ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ నాయక్ ఆదేశాల మేరకు వైన్స్ షాప్ లైసెన్స్ సస్పెన్షన్ చేసి షాపును సోమవారం రాత్రి సీజ్ చేసినట్లు తెలిపారు.





# నగరంలో డీ అడిక్షన్ సెంటర్ ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** నగరంలోని ఖలీల్ వాడిలో ఆల్కాహాల్ మత్తు పదార్థాల వ్యసన విముక్తి కేంద్రం డా.విశాల్ ఆసుపత్రిలో ఏర్పాటయింది. ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు, ఎర్రగడ్డ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డా.ఉమాశంకర్ ముఖ్య అతిథిగా హాజరై వ్యస విముక్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యూరో సైక్రియాటిస్టు డా.విశాల్ మాట్లాడుతూ యువత ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని డీ అడిక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్, వైద్యులు జీవన్ రావు, సురేష్ కుమార్, శ్రీశైలం, శివప్రసాద్, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూరు విద్యార్థి గన్ను వినయ్‌కి బంగారు పథకం



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన గన్ను వినయ్ అనే విద్యార్థి వరంగల్ జిల్లా చైతన్య డిమ్డ్ టు బి విశ్వవిద్యాలయం లో ఎంఎస్సి మైక్రో బయోలాజి పరీక్ష ఫలితాల్లో గోల్డ్ మెడల్ ర్యాంకు సాధించారు. విద్యార్థి వినయ్ ని భారత ప్రభుత్వసాయి సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ మాజీ సెక్రటరీ చెంద్రశేఖర్ మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెస్ డెంట్ కళ్యాణ్ చక్రవర్తి .చైతన్య విద్యాసంస్థల చైర్మన్ పురుషోత్తమరెడ్డి ర్యాంక్ సాధించిన వినయ్ కి బంగారు పథకాన్ని .పట్టా అందించి అభినందించారు. పేదరిక కుటుంబంలో ఉంటూ ఉన్నత చదువుల్లో వినయ్ ఫలితాలు అవార్డులను దక్కించుకుంటున్నారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాల లో 10 వ తరగతి పరిక్షల్లో 9.3 గ్రేడ్ సాధించిన అనంతరం హనుమకొండ పట్టణంలో ని ఎస్ఆర్ ధ్రువ లో ఇంటర్ బైపీసీ చదివి. చైతన్య విశ్వవిద్యాలయంలో డిగ్రీ లో బిఎస్ సి చదివి.పీజీ లో ఎంఎస్సి మైక్రో బయోలాజిలో గోల్డ్ మెడల్ సాధించారు.

# భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా రామడుగు వెంకటాచారి



**కేసముద్రం ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలానికి చెందిన రామడుగు వెంకటాచారి భారతీయ జనతా పార్టీలో గత కొంత కాలం నుండి పార్టీ లో సంస్థాగత ఎలక్షన్ లో పార్టీ గెలుపు కొరకు, భారతీయ జనతా అభివృద్ధి కొరకు పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నేను చేసిన పనిని గుర్తించి భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర పార్టీకి,జిల్లా పార్టీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలియజేస్తూ నా నియమకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వి రాజవర్ధన్ రెడ్డి కి,శ్రీయాపసీతయ్య కి,శ్రీ రాచకొండ కొమురయ్య కి,శ్రీ ఒద్దిరాజు రామచందర్ కి, జాటోత్ నాయక్ కి, జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్లు కి,జిల్లా కార్యవర్గానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.





## వేం నరేందర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను కలిసిన కేసముద్రం నాయకులు

**కేసముద్రం ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి రెండవసారి రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లను మంగళవారం కల్వల గ్రామానికి చెందిన రెడ్డి సంఘం ప్రతినిధులు హైదరాబాదులో కల్వల మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి నేతృత్వంలో కలిసి అభినందించారు. మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి కేసముద్రం, ఇనుగుర్తికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త వద్దిరాజు రవిచంద్రకు రెండవ సారి రాజ్యసభ సభ్యులుగా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంట సంజీవరెడ్డి, యెదల్ల యాదవ రెడ్డి, మాందాటి వెంకటరెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, గంటా బాల కృష్ణారెడ్డి, కొమ్మాల సమ్మిరెడ్డి, జిన్నా సంజీవరెడ్డి, కొమ్మాల యాకూబ్ రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, గంట మహేందర్ రెడ్డి, గుర్రం నరేందర్ రెడ్డి, సంకెపల్లి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర వంతెన వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు మేడారం జాతర కావడంతో మహారాష్ట్ర ఛత్తిస్ గడ్ నుండి అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు ఉండడంతో తనిఖీలు చేపట్టి వాహనాల ధ్రువ పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లను పరిశీలించి పత్రాలు లేని వాహనదారులని విచారించారు మేడారం జాతర సందర్భంగా వాహనాలు ఎక్కువగా వెళు ్తంటాయి కాబట్టి నెమ్మదిగా వెళ్లాలని వాహనదారులకు ఎస్సై చూసించారు వారి వెంట సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 నినాదం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు అన్నారు మేడారం మహా జాతర సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ సెంటర్ ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం తోలుతా ప్రారంభించిందని చెప్పారు. ఈ సదుపాయాన్ని జాతర సందర్భంగా సైతం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ సోదరీమణులు పథకాన్ని సద్వినియోగం చేసుకొని , ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు ఆర్టీసీ బస్సు సర్వీసులలో వెళ్లి తల్లుల ఆశీస్సులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాజ కొమురయ్య, గుట్ల తిరుపతి, కాత్రేవుల సాయిలు, కొక్కుల సదానందం, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మూల శంకర్ గౌడ్ ,టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, చిలుముల రాజమౌళి, క్యాతం మార్కండేయ, గడ్డం కొమురయ్య, పర్లపల్లి కుమార్, సుదర్శన్, నాయకులు కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- ఎమ్మెల్యే రేవూరి...

**పరకాల ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంతో ప్రతి కార్యకర్త వ్యక్తిగత భేదాభిప్రాయాలు వీడి సమిష్టిగా కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పరకాల పట్టణ, పరకాల, నడికుడ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే లక్ష్యంతో వ్యక్తిగత భేదాభిప్రాయాలు పక్కన పెట్టి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాల కంటే రెట్టింపు ఫలితాలు వచ్చే విధంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఎంతటి వారైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు గౌరవం ఉంటుందని బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని గత అసెంబ్లీ ఎన్నికలలో మరియు వచ్చే



పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ ప్రాతిపదికన స్థానిక సంస్థల లో, నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందించడం జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీ లను నూటికి నూరు శాతం నెరవేర్చడంతో పాటు ప్రజారాంజక పాలన అందించి అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందడం జరుగుతుందని రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని బిజెపి మనకు పోటీ కానే కాదని వచ్చే పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో ఆయా పార్టీలను ప్రజలు బొంద పెట్టడం ఖాయమని అన్నారు.

# ఘనంగా లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం

- విద్యార్థులు జీవన ప్రమాణాలు అలవర్చుకోవాలి
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం
- కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు

**జమ్మికుంట, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎం పి ఆర్ గార్డెన్స్ లో లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు.. విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ డా. పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. తల్లితండ్రులు కూడా వారికి ఎన్ని పనులు ఉన్న కొంత సమయాన్ని పిల్లలతో కూడా గడుపుతూ ఉన్నట్లయితే తల్లిదండ్రులపై సమాజంపై అవగాహన కలుగుతుందని అన్నారు. దీంతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుందన్నారు..విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన విద్యను అందించుటకు రెసిడెన్షియల్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.. అనంతరం పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న యూకేజీ విద్యార్థులకి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ని చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అందించారు..వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో



ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు,పాఠశాలలో అత్యధిక హాజరు శాతం ఉన్న విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు..ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. కేరళ రాష్ట్రపు కలాయిరిపట్టు, రైతుల పైన రూపొందించిన మైం షో, పేరెంట్స్ పై రూపొందించిన స్కిట్స్, వివిధ పాటలపై విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, దయాకర్ రావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.